


ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం, 07 జనవరి 2024 — 7 పేజీలు



# ఈ నెల 27న ప్రత్యేక వైద్య శిబిరం

## - ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

**మంచిర్యాల,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డి స్పోర్ట్స్ రెడ్ సెల్ కమిషన్ సభ్యురాలు మాధవి శాసనకోట, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడుతో వైద్య శిబిరం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తి మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహణ కొరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, వైద్యాధికారులు, వైద్యులు, తగినంత సిబ్బంది, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ప్రైవేట్ ఆసుపత్రుల నుండి వైద్య నిపుణులను ఏర్పాటు చేయాలని, గుండె సంబంధిత పరీక్షలతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు






అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఐ. ఎం. ఏ. సంస్థను సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు లేకుండా శిబిరం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రాజేశ్వర్, వైద్యాధికారి డా. ఫయాజ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబందిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి చివరి ఆయకట్టు వరకు సాగునీరు

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో యాసంగి పంటల సాగుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తపోతల పథకం ద్వారా చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గూడెం సత్యనారాయణ స్వామి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు యాసంగి పంట సాగునీరు అందించడం కోసం మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్రావు, గూడెం ఎత్తిపోతల పథకం ఈ. ఈ. కె.దశథం లతో కలిసి శనివారం జిల్లాలోని దండేపల్లి మండలం తానిమడుగు గ్రామం వద్ద 30వ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నుండి హాజీపూర్ 42వ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వరకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి పంటల సాగు కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని దాదాపు 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. 90 రోజుల ఆరుతడి పంటలకు సాగునీరు అందించేందుకు సిద్దంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి




ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సాగునీటి విడుదల ద్వారా చెరువులు, బావులు నింపడం జరుగుతుందని, యాసంగికి సాగునీటి సరఫరాలో విద్యుత్ హెచ్చుతగ్గులు, నీటి లీకేజీ సంబంధిత సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు డి-90 వరకు ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, సమస్య వివరాలు తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్సాగర్రావు మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల పథకం నుండి వారబంధీ పద్ధతిలో నీటి విడుదల జరుగుతుందని, ఏప్రిల్ 15వ తేదీ వరకు సాగునీటిని అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందిస్తున్న సాగునీటిని వినియోగించుకుని




వ్యవసాయ అధికారుల సూచన మేరకు లబ్ది చేకూరే పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, జెడ్.పి.టి.సి.లు, ఎం.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాదు బ్యూరో, జనవరి 06,సూర్య మేజర్ న్యూస్:**



ప్రజా పాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం స్థానిక నలంద కళాశాలలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించి ఆపరేటర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన దరఖాస్తులను ఎలాంటి తప్పులు దొర్లకుండా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలనీ ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను సరిచేసుకొని నమోదు చేయాలని అన్నారు. నిర్దేశించిన సమయంలోగా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ శైలజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాదవ్ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**



పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు.కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామం వద్ద ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన తొమ్మిది లక్షల 56వేల కాలువ పనులకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోని ఎన్ఆర్ఈజీఎస్ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు.పేదల సంక్షేమానికి కృషి చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.అనంతరం కడెం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాబోవు రోజుల్లో ఒక లక్ష 16 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఆడపడుచు పెళ్లికి ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి,ఎమ్మార్వో రాజేశ్వరి,కడెం ఎంపీపీ అలెగ్జాండర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్,ముస్కు రాజు,వాజిద్ ఖాన్,భూషణ్,మాదాసు రాజేశ్వర్,కసుల,భూమన్న ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అభయ హస్తం పథకం ధరఖాస్తుల గడువు



**మంచిర్యాల టౌన్, జనవరి 6: సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం ఐదు పథకాలకు దరఖాస్తుల స్వీకరణ చివరి ఘట్టానికి చేరింది రాష్ట్ర ప్రభుత్వం తాము అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీ ల పథకాన్ని అర్హులైన పేద ప్రజలకు అందరానికి ప్రజా పాలన నిర్వహించి అభయ హస్తం ఆరు గ్యారంటీలో పథకానికి దరఖాస్తులు స్వీకరించడానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది, మంచిర్యాల జిల్లా కేంద్రం లోని పట్టణంలో వివిధ వార్డులలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులు అన్ని ఈనెల 17 నుండి ఆన్లైన్లో పొందుపరచబడతాయని అధికారులు వెల్లడించడంతో ప్రజలు తాము అర్హులైన పథకాల కోసం వేచి చూస్తున్నారు,ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల పట్టణంలో మున్సిపల్ ఆఫీస్, 12వ వార్డు మరియు 2వార్డు లలో అభయ హస్తం దరఖాస్తు సమర్పించడానికి ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు సల్ల రమ్య, పత్తి తిరుపతి మరియు అధికారులు పాల్గొన్నారు.

# పి టి జి కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని పి టి జి కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్ డి ఓ సురేష్ తో కలిసి పి టి జి కుల సంఘాల నాయకులు, పటేళ్లతో ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా పిటిజి ల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పి టి జి ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన జన్ మన్ పథకం లబ్ధి పొందాలంటే జిల్లాలోని పి టి జి కులాల వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ



ఖచ్చితంగా జన్ మన్ బ్యాంకు ఖాతా, కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలని, ఈనెల 15వ తేదీలోగా సంబంధిత పత్రాలు అన్ని కలిగి ఉండేలా కుల సంఘాల నాయకులు, పటేళ్లు పి టి జి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ పథకం కింద హెల్త్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, పి టి జి ప్రజల అభివృద్ధికి అన్ని విధాలుగా పి టి జి ప్రజల అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి టి జి కుల సంఘాల నాయకులు, గ్రామ పటేళ్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

## -జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్

### -ఎ.ఎస్.ఐ నుండి ఎస్ఐలు గా పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జనవరి సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సివిల్ విభాగం నందు ఎ.ఎస్ఐ లుగా పని చేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన ఆర్ .తిరుమల, ఎం.రాములు, పి.చంద్ర మిత్రా, ఎం.భోజరావ్, ఆర్.వెంకటేశ్వర్లను జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ పోలీస్ కార్యాలయం నందు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.



# ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గెలుపు సందర్భంగా మొక్కుబడి చెల్లించుకున్న ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు

**భైంసా,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పవర్ రామారావు పటేల్ గెలిస్తే భైంసా పట్టణం సంతోష్ నగర్ లోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి సారంగాపూర్ లోని హనుమాన్ ఆలయం వరకు పాదయాత్రగా వెళతామని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు సాప పండరి,ప్రకాష్ పటేల్ మొక్కుకున్నారు.అనంతరం ముధోల్ ఎమ్మెల్యేగా పవర్ రామారావు పటేల్ భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా శనివారం భైంసా పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి సారంగాపూర్ లోని హనుమాన్ ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. మార్గమధ్యంలో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పవర్ రామారావు పటేల్ ను కలిసి వారి పాదయాత్రను కొనసాగించారు.



# ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్లైన్లో ప్రజా పాలన దరఖాస్తుల వివరాలు నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు



అందించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియతో పాటు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న తీరును మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు కొనసాగిందని, ఈ నెల 6 నుండి 17వ తేదీలోగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో నమోదు విధానంపై తహశిల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య నమోదు చేసిన అనంతరం కులం, పుట్టిన తేదీ ఆధార్కార్డు, రేషన్కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతుభరోసా పథకాల సంబంధిత వివరాలు దరఖాస్తు ఫారములో నమోదు చేసిన విధంగానే ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. దరఖాస్తు ఫారములను, జతపరిచిన నకలు ప్రతులను పరీక్షించాలని, దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి ప్రతి సమాచారాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. డాటా ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి



చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందాలి

## ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముధోల్, జనవరి06,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం పథకం ద్వారా ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ



అందాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం బైంసా మండలం మహాగాం గ్రామంలో అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన నేటితో ముగియటం వలన, సర్వే నిర్వహించే సమయంలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జెడ్పీటీసీలు, సర్పంచులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు ఉన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి వుండాలి

**కడెం,జనవరి06,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులకు చట్టాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని ఖానాపూర్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ జితిన్ కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం 12



గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చట్టాలపై అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు, విద్యార్థులు తమ భవిష్యత్తుకు పునాది ఈ చదువుకునే సమయమేనని ఇప్పుడు ఒక సంకల్పంతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు . అలాగే విద్యార్థులు విద్యార్థి దశలోని చట్టాలు చట్టం ద్వారా అందే సేవలు తెలుసుకోవాలన్నారు. బాల్య, వివాహాలు ,బాల కార్మికులు తదితర వాటి పట్ల విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, బక్కశెట్టి కిషోర్ ,భాశెట్టి శివకుమార్, రాజశేఖర్, రాజలింగం, పరమేశ్వర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ భీమ్రావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రబింద్రా విద్యార్థులు ఎంపిక

**ముధోల్, జనవరి 06 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నిర్మల్ జిల్లా జూనియర్ జిల్లా స్థాయి బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీల్లో ముధోల్ రబింద్రా పాఠశాలకు చెందిన విద్యార్థులు డి. కావేరి, అక్షయ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని 49వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పోతన్న యాదవ్, ప్రిన్సిపాల్ సాయినాథ్, ఉపాధ్యాయులు శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయికి తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరుస్తూ ఎంపిక కావాలని, పాఠశాల, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భీంరావ్ దేశాయి, కరెస్పాండంట్ రాజేందర్, పిఈటిలు రామకృష్ణ, మీనా, ఉపాధ్యాయులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీల్లో ప్రతిభ..అభినందించిన ఏఎస్పీ..సన్మానించిన గ్రామస్తులు





**ముధోల్, జనవరి 06, సూర్య మేజర్ న్యూస్**

బాసర మండలంలోని కిర్గుల్ (బి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 7 తరగతి చదువుతున్న కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన ముత్యాల మనోరంజని లాతూర్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకుంది. శనివారం గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సారెడ్డి మనోరంజనిని శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు భైంసా ఏఎస్పీ సుభాష్ కాంతిలాల్ పాటిల్ అమ్మాయిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ప్రతిభ కనబరుస్తూ మరెన్నో శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కిర్గుల్ (బి) గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామాన్ని అదేవిధంగా పాఠశాల పేరును నిలబెట్టడం తమకు గర్వకారణం అని అన్నారు. ఉపాధ్యాయులు సహకారంతో భవిష్యత్తు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని, మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ముగింపు






**ముధోల్, జనవరి06 ,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఎల్వత్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం వైస్ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన వారందరికీ లబ్ది చేకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్వత్ గ్రామ సర్పంచ్ శేషేరావు, సింగిల్ విండో చైర్మన్ నారాయణరావు పటేల్, కో ఆప్షన్ మెంబర్ గోవిందరావు పటేల్, ఎఎంసి డైరెక్టర్ దిగంబర్ పటేల్, ఖర్బాల చంద్రశేఖర్ పటేల్, మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్రకాంత్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**మంచిర్యాల,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా న్యాయస్థానంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన బోయ శ్రీనివాసులు ను శనివారం జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ బదావత్ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# విస్తృతంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టండి

## ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ అహ్మద్



**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జనవరి సూర్య మేజర్ న్యూస్**

విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి అహ్మద్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ కార్యాలయానికి రమా బాయి మహిళ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు వచ్చి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి అహ్మద్ మాట్లాడుతూ సామాజిక సేవ చేసినప్పుడే సంతృప్తి కలిగినప్పుడు సమాజంలో యధావిధిగా గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సామాజిక సేవ చేయాలనే దృక్పథంతో మహిళ లోకం నుండి సొసైటీ ఏర్పాటు చేసుకొని సేవ చేయాలని మహిళలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని సొసైటీ సభ్యులను అభినందించారు. రాబోయే రోజుల్లో రమా బాయి మహిళ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చేపట్టే సామాజిక సేవ కార్యక్రమాలకు తమ ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని కలిసి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. అంతకముందు రమా బాయి మహిళ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఎం లలితకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సొసైటీ లీగల్ అడ్వైజర్ కే కిషోర్, సొసైటీ సభ్యులు సిహెచ్ కమల , తాండ్ర వరలక్ష్మి , దుర్గం షీలా , పి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ తాలూకా యాదవ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ముధోల్,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ తాలూకా యాదవ సంఘం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముధోల్ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా డాక్టర్ కుమార్ యాదవ్ (భైంసా),ఉపాధ్యక్షులుగా మేకల దేవిదాస్ యాదవ్ (ఝరి),సెక్రెటరీగా మేకల దోని శ్రీనివాస్ యాదవ్ (బోసి), జాయింట్ సెక్రటరీగా శేఖర్ యాదవ్ (సూర్యాపూర్), ప్రధాన కార్యదర్శిగా గురుప్రసాద్ యాదవ్ (ఎడిబిడ్), క్యాషియర్గా హనుమన్లు యాదవ్ (సాంగ్వి),సలహా సభ్యులుగా సాయినాథ్ (హిపనెల్లి)జి.మల్లయ్య (రంజిని),రాజలింగు(సాంగ్వి),నరేష్ (మాలేగావ్), నరసయ్య (పిప్పిరి),జె.నాగేష్ (భైంసా),సాయినాథ్ ( భైంసా),సుభాష్ (బాసర్),గంగాధర్ (లింబ),సురేష్ (బోరిగం),రాజు (భామిని కె)లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు



మాట్లాడుతూ యాదవ్ సంఘం బలోపేతం చేసేందుకు కృషి చేస్తూ అందరికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువా తో సత్కరించారు.

# పేదల పక్షమే కాంగ్రెస్ ప్రభుత్వం

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల టౌన్,జనవరి 6,సూర్య మేజర్ న్యూస్:**




మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల్ లోనిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమం కి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల ప్రభుత్వం అని ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షమే ఉంటుందని పక్షమే ఉంటుందని అందులో భాగమే అభయహస్తం పథకాన్ని ప్రారంభించామని ప్రజలకు ఏం కావాలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలిసినంతగా ఎవరికి తెలియదని మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ అన్నారు.చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం ఐదు పథకాలకు దరఖాస్తుల స్వీకరణ చివరి ఘట్టానికి చేరింది రాష్ట్ర ప్రభుత్వం తాము అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీ ల పథకాన్ని అర్హులైన పేద ప్రజలకు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.



# అభయహస్తం కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**భైంసా,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మహాగాం గ్రామంలో జరిగిన అభయహస్తం-ప్రజా పాలన కార్యక్రమంలో ముధోల్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ



మేరకు ఆయన మాట్లాడుతూ అసలైన లబ్ధిదారులను గుర్తించి,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరపాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు ఉన్నారు.

# వేసంగి లో వేసే వరి పంట పై రైతులకు అవగాహన

## -మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

**సోన్, జనవరి 6 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని కూచంపల్లి గ్రామంలో శనివారం వేసంగిలో వేసే వరి పంటపై రైతు లకు అవగాహన కల్పించినట్లు ఏవో వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో వినోద్ కుమార్ మాట్లాడుతూ వరి పంట పై బాస్వరాన్ని కరిగించే జీవన ఎరువు పై పలు సూచనలు చేశారు. భూమిలో కరగని స్థితి లో ఉన్న భస్వరాన్ని కరిగించే జీవన ఎరువుల వాడకం, ఉపయోగాల గూర్చి రైతులకు చెప్పారు. ఒక ఎకరం పొలం లో చల్లటానికి 500 మి లి. పాస్ఫో బాక్ట్ ద్రావనానికి తగినంత నీటిని కలిపి 30 కేజీ ల పశువుల ఎరువు లేదా వెర్మి కంపోస్ట్ లేదా ఇసుక లో కలిపి వాడవలెను. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు.వరి నారు మడి లో నాటు వేయడానికి వారం రోజుల ముందు కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలు వేసి వరిలో మోగి పురుగు ఉధృతి తగ్గించు కోవచ్చు అని రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమ లో ఏ ఈ ఓ అంబాజీ,సర్పంచ్ ఇందురి రాజు,ఉప సర్పంచ్ సాయి నాథ్,ఎంపీటీసీ రాజేశ్వర్,లింగన్న ,శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల పనితీరు పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ ప్రతినిధి,జనవరి06,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో శనివారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలసి మున్సిపల్ అధికారులు , సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ మున్సిపాలిటీ లలో పన్ను వసూల లక్ష్యాలను సాధించడానికి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మున్సిపల్ కమిషనర్ సి ఎస్. రాజు ను ఆదేశించారు.గత ఏడాది ఎప్రిల్ నుండి ఇప్పటివరకు వసూలు చేసిన వివరాలను ఆర్ ఐ, బిల్ కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది ఎవరూ కూడా వారి వారి విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతోపాటు , అడిగినదానికి సరైన సమాధానం చెప్పకుండా దాటి వేయడం తో అసలు ఫీల్డ్ కి వెళుతున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత రిజిస్టర్ లు, రికార్డులను ఆన్ లైన్ రిపోర్ట్ లను పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు.వంద శాతం వసూలు పూర్తి చేయాలని మార్చి నెల వరకు ఆగకుండా ప్రతీ రోజు ఫీల్డ్ కి వెళ్లి ఎక్కువ మొత్తం లో బకాయిలు ఉన్న వారిని గుర్తించి, మొండి బకాయిలను వెంటనే వసూలు చేయాలని, లేని పక్షంలో నోటీసులు జారీ చేసి సీజ్ చేయాలని ఆదేశించారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది తమ తమ విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**లోకేశ్వరం,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం పుస్పూర్ గ్రామంలో కోనాజీ సర్నారెడ్డి,సిందే మాధరావ్ పటేల్ ఇటీవలే అస్వస్థతకు గురై తుది శ్వాస విడిచారు.వారి కుటుంబ సభ్యులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించి వారిలో మనోధైర్యాన్ని నింపారు.వారితో పాటు మండల బిజెపి నాయకులు,బిజెపి



కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పేపర్ మిల్లు వెదజల్లుతున్న కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్

**సిర్పూర్ కాగజ్ నగర్,జనవరి06, సూర్య మేజర్ న్యూస్:**



సిర్పూర్ పేపర్ మిల్లు వెదజల్లుతున్న కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుహైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్యని వారి కార్యాలయంలో కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు వెదజల్లుతున్న వాయు, జల కాలుష్యం వల్ల కాగజ్ నగర్, పరిసర ప్రాంత ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.కార్యదర్శి స్పందిస్తూ కాలుష్యానికి కారణమైన మిల్లు పై విచారణ నిమిత్తం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సూర్య



## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన సోన్ కేజీబీవీ విద్యార్థిని

**సోన్, జనవరి 6 సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సోన్ కేజీబీవీ విద్యార్థిని భువన ఎంపికైనట్లు ప్రత్యేక అధికారి లతా దేవి తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి లతా దేవి మాట్లాడుతూ జోనల్ స్థాయిలో సాఫ్ట్ బాల్ పోటీలు ఆసిఫాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీలలో సోన్ కేజీబీవీ పాఠశాలకు చెందిన ఆరవ తరగతి చదువుతున్న భువన అనే విద్యార్థి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొనడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ బాల్ పోటీలలో భువన అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. భువన అనే విద్యార్థి ఆర్మూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 16న నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ఆటలలో ముందుండాలని అన్నారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్



పోటీలకు ఎంపికైన భువన ను ప్రత్యేక అధికారి లతా దేవి, పి ఈ టి టీచర్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దు..






**- అధికారుల స్వచ్ఛందంగా పని చేయాలి**

**- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**పెంబి, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను కొందరు దళారులు తప్పుద్రోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తారని ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.శనివారం పెంబి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనగా గ్రామస్తులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామ సర్పంచ్, ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో దాళారులు దళిత బంధు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసారని తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం కాళీ చేసిందని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.అక్రమంగా ఇసుక మాఫియా చేస్తున్న వారి బండ్లను సిజ్ చేయాలనీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పశువుల కాపరులు మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్లినప్పుడు అటవీ సిబ్బంది వారికి అడ్డు పడటం సరైనది కాదు అని వారికోసం ప్రత్యేక అటవీ ప్రాంతాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్, ప్రజా పాలన ప్రత్యేక అధికారి అంబాజీ,ఎంపీడీఓ సుధాకర్, ఎంపీవో రత్నాకర్,జేబీఎం జిల్లా అధ్యక్షులు తులాల శంకర్, నాయకులు గుగ్గిళ్ల భూమేష్, దేవేందర్,మల్లేపల్లి స్వామి, భీమ్ రావు,పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధి ఏపీఓ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ లు గోపి, సుధాకర్, భూమన్న ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి.






**- కలెక్టర్ బాధవత్ సంతోష్**

**- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో కలిసి గూడెం నీటి విడుదల**

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్ :**

గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు యాసంగి పంటకు సాగు నీరు అందిస్తున్నామని, నీటిని రైతులు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కలెక్టర్ బాధవత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం దండేపల్లి మండలం తానిమడుగు గ్రామం వద్ద 30వ డిస్ట్రిబ్యూటరి కెనాల్ నుంచి హాజీపూర్ మండలం 42వ డిస్ట్రిబ్యూటరి కెనాల్ వరకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి అయన నీటిని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 15 వేల పై చిలుకు ఎకరాలకు రెండు టీఎంసీల నీటిని ఇస్తున్నామన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నందున ఆరు తడి పంటలు వేసుకుంటే బాగుంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ఆసం అఖిల్ నియామకం

**జనవరి 6 సూర్య మేజర్ న్యూస్ :**

**బెల్లంపల్లి** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి తెలంగాణ ఇన్చార్జి సురభి రమేష్ బాబు మంచిర్యాల జిల్లా యువజన అధ్యక్షులు తాళ్ల సంపత్ రెడ్డి బెల్లంపల్లి నియోజకవర్గ



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమడుగుల మహేందర్ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో వారి చేతుల మీదగా ఈ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూఆసం అఖిల్ బెల్లంపల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ

## షీ టీం ఆధ్వర్యంలో మహిళా రక్షణ పై అవగాహన

**నిర్మల్, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ పట్నంలోని సోమవార్ పెట్ ప్రభుత్వపాఠశాలలో శనివారం షీ టీం ఆధ్వర్యంలో మహిళారక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సుమంజలి మాట్లాడుతూ.. మహిళలకు



విద్యార్థినీలకు ఇలాంటి ఇబ్బందులు కలిగిన షీ టీంను సంప్రదించాలని తెలిపారు. షీ టీం పనితీరును విద్యార్థులకు వివరించారు. అనంతరం బ్యాడ్ టచ్ గుడ్ టచ్ వాటిపై వివరించారు. ఇందులో సిబ్బంది లింగయ్య, రమాదేవి తదితరులు ఉన్నారు.

## కార్మికులకు ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం

**నిర్మల్, జనవరి, 6, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుటచేపట్టిన మున్సిపల్ కార్మికులకు శనివారం ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ..



కార్మికులకు 2 నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 45 మంది లేబర్స్ 15 మంది డ్రైవర్స్ లకు 4 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని అన్నారు. ప్రతినెలా 5 లోపు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

సూర్య
ఆదివారం, 7 జనవరి 2024

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం





**మందమర్రి టౌన్, 6 జనవరి, సూర్య మేజర్ న్యూస్ :**
ఫిబ్రవరి 21 నుండి 24 తారీకు వరకు ఆర్కే-1 ఏ సమీపంలోని పాలవాగు వద్ద గల సమ్మక్క గద్దెల వద్ద నిర్వహించబోవు సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు చేసేందుకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ అన్ని గనుల డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం ఏ.మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు జాతరలో తీసుకోవలసిన జాగ్రత్తలు, జాతర ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సలహాలు సూచనలు జీఎం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏరియా రక్షణ అధికారి రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి రాజన్న, డీజీఎం సివిల్ శ్రీనివాసులు, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు తరలిన అయ్యప్ప స్వాములు





**రామకృష్ణాపూర్, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి భక్తులు నియమ నిబంధనలతో ఉపవాసాలు ఉంటూ 41 రోజులు పాటు కఠోర దీక్షలును చేపట్టారు. వారు చేపట్టిన అయ్యప్ప దీక్షలు 41రోజులు ముగియడంతో శ్రీ కోదండ రామాలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో చంద్రగిరి లక్ష్మణ్, నల్లగొండ నర్సింగ్ గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు, భక్తులకు వేదాంతం పురుషోత్తమ చార్యులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరిమలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రచార కార్యదర్శి దండు సదానందం, కమిటీ సభ్యులు చిలుముల గౌతం, జాడి సతీష్,పిల్లి మణి కుమార్, సురేందర్ గురు స్వాములు వెంకన్న, లంక రామస్వామి, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## - పెద్దనపల్లి సర్పంచ్ వేముల కృష్ణ

**బెల్లంపల్లి జనవరి 6 సూర్య మేజర్ న్యూస్ :**
కాసిపేట మండలంలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ వేముల కృష్ణ మాట్లాడుతు మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా మంచి నిర్ణయం ఈ రోజు మహిళలు సంఘాలుగా ఏర్పాటు చేసుకుని పొదుపును బ్యాంకు లో జమ చేస్తు వారు గ్రామాల్లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనుటకు బ్యాంకు వారు రుణాలు మంజూరు చేయడం వాటి ద్వారా ఆర్థికంగా సామాజికంగా కుటుంబాలు ఎదగడం జరుగుతుంది ఆన్లైన్ సేవలు రావడంతో ప్రజలు మొబైల్ ద్వారా చేసుకోవడంతో సైబర్ నేరగాళ్లు రంగ ప్రవేశం చేసి దోచుకోవడం జరుగుతుంది కాబట్టి చాల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్యంపల్లి



బ్రాంచి బ్యాంకు మేనేజర్ రాజ్ అన్సారీ మాట్లాడుతు ఆర్థిక క్రమశిక్షణ, సైబర్ నేరాల పై చాలా చక్కగా వివరించారు దీనిపైన కళా జాత బృందం చే మాయాజాలం రూపంలో మహిళలుకు, రైతులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయి కృష్ణ, ఏపియం వెంకటేష్,సిసి లు రాజమల్లు, లక్ష్మి, శారదా, రాజమల్లు బ్యాంకు సిబ్బంది, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు

**సిర్పూర్ జనవరి 6 సూర్య మేజర్ న్యూస్ :**
సిర్పూర్ పేపర్ మిల్లు వెదజల్లుతున్న కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఫిర్యాదు చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య గారిని వారి కార్యాలయంలో కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు వెదజల్లుతున్న వాయు మరియు జల కాలుష్యం వల్ల కాగజ్ నగర్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కార్యదర్శి గారు స్పందిస్తూ కాలుష్యానికి కారణమైన మిల్లు పై విచారణ నిమిత్తం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కబడ్డీ పోటీల్లో ప్రతిభ అభినందించిన ఏఎస్పీ సన్మానించిన గ్రామస్తులు

**ముధోల్, జనవరి 6, సూర్య మేజర్ న్యూస్ :**
బాసర మండలంలోని కిర్గుల్ (బి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 7 తరగతి చదువుతున్న కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన ముత్యాల మనోరంజని లాతూర్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకుంది. శనివారం గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ సుధాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వారెడ్డి మనోరంజనిని



శాలువతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు భైంసా ఏఎస్పీ సుభాష్ కాంతిలాల్ పాటిల్ అమ్మాయిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంచి ప్రతిభ కనబరుస్తూ మరెన్నో శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కిర్గుల్ (బి) గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామాన్ని అదేవిధంగా పాఠశాల పేరును నిలబెట్టడం తమకు గర్వకారణం అని అన్నారు. ఉపాధ్యాయులు సహకారంతో భవిష్యత్తు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని, మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# సంస్కార్ పాఠశాలలో ఘనంగా "ఫుడ్ ఫెస్టివల్"కార్యక్రమం

**భైంసా,జనవరి 06,సూర్య మేజర్ న్యూస్ :**
భైంసా పట్టణంలోని సంస్కార్ ప్రాథమిక పాఠశాలలో శనివారం "ఫుడ్ ఫెస్టివల్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు రకరకాల పిండివంటలు, ఆహార పదార్థాలతో ప్రదర్శనను



నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.